'రాయల' మృతికి పలువురి సంతాపం

ఖమ్మం వ్యవసాయం, మే 15: అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు మృతిచెందారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు. తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన రాయల మండలంలోని పదవీ బాధ్యతలు నిర్వహించారు. ఇంగ్లీష్ బాష, సాహిత్యంలో మంచి పట్టు కలిగిన నేతగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉంది. ఒక దఫా ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్‌గా పనిచేసిన రాయల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన డీసీఎంఎస్ చైర్మన్‌గా సైతం బాధ్యతలు నెరవేర్చారు. రాయల మరణం పట్ల మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం. పలువురు డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్లు సంతాపం వ్యక్తం చేశారు.

రాయల మృతి పార్టీకి తీరనిలోటు ..

ఖమ్మం వ్యవసాయం/సత్తుపల్లి, మే 15: మాజీ డీసీఎంస్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. రాయల మృతి వార్త తెలుసుకున్న మధు, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి హైదరాబాద్‌లోని యశోద వైద్యశాలకు వెళ్లారు. రాయల మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. రాయల కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. రాష్ర్టంలోనే రైతాంగ నేతగా ప్రత్యేక గుర్తింపు పొందిన నాయకుడు మరణించడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

ఎంపీలు నామా, వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడ సంతాపం

రాయల శేషగిరిరావు మృతికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. రాయలతో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం జీవితాంతం పనిచేసిన నాయకుడని వారు కొనియాడారు.

డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ నివాళి..

రాయల నాగేశ్వరరావు మృతి అత్యంత బాధాకరమని డీసీఎంఎస్ ప్రస్తుత చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ తాతా మధు, జడ్పీ చైర్మన్ కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ నేత కొండబాల తదితరులు

అనారోగ్యంతో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల మృతి

బీఆర్ఎస్ నాయకుల సంతాపం ..

రాయల మృతి పార్టీకి తీరనిలోటు
బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు
సంతాపం వ్యక్తం చేసిన పువ్వాడ, ఎంపీ వద్దిరాజు

ఎర్రుపాలెం, మే 15: ఖమ్మం డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు మృతిపట్ల బీఆర్ఎస్ మండల నాయకులు బుధవారం సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. సంతాపం తెలిపిన వారిలో జడ్పీటీసీ శీలం కవిత, బీఆర్ఎస్ నాయకులు పంబి సాంబశివరావు, యన్నం శ్రీనివాసరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

పెనుబల్లి మండల కమిటీ..

పెనుబల్లి, మే 15 : డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు అకాల మృతిపట్ల బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తిగా జిల్లాలో పేరొందిందని రాయల మృతి మనకు తీరనిలోటని మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మండల పార్టీ తరపున సానుభూతి తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ సంతాపం..

వైరాటౌన్, మే15 : మాజీ డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకటశేషగిరిరావు మృతి పట్ల వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ సంతాపం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సత్తుపల్లి టౌన్, మే 15 : సత్తుపల్లి 33/11కేవీ సబ్‌స్టేషన్ మెయింటినెన్స్‌లో భాగంగా లైన్ క్లియరెన్స్ తీసుకోవడం జరుగుతుందని దీంతో సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శరత్ బుధవారం తెలిపారు. సత్తుపల్లి టౌన్-1, టౌన్-2, టౌన్-3, కిష్టారం, కాకర్లపల్లి ఏజీఎల్ ఫీడర్‌లో అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని కోరారు.

బాల పురస్కార్ ఆవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం వ్యవసాయం, మే 15: ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆవిష్కరణ, ఆసాధారణ ప్రతిభా పాఠవాలు, ఆటలు, కళలు, సామాజిక సేవ, ధైర్య సాహస కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన బాలలకు ఆవార్డులు అందజేస్తామని తెలిపారు. 5-18 యేళ్ల లోపు బాల బాలికలు జూలై 31 లోపు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తరువాత మరో జత కాపీ సెట్ జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

వసతిగృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కారేపల్లి, మే 15 : మండల కేంద్రంలోని గిరిజన పోస్టు మెట్రిక్ వసతి గృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వార్డెన్ స్వర్ణలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరం నుంచి బాలుర వసతిగృహాన్ని తిరిగి కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటర్ ఆపై విద్యనభ్యసించే బాల,బాలికలు వసతిగృహాలలో ఉండేందుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను కేజీబీవీ పక్కన గల పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహంలో అందించాలన్నారు. మరిన్ని వివరాలకు 99512 3580 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

శాంతమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే రాగమయి

వేంసూరు, మే 15 : మండలంలోని బీమవరం గ్రామానికి చెందిన చేకూరి శాంతమ్మ దశదినకర్మను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయిదయానంద్ పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేల చల్లబడ్డాకే సాగు చేయండి

తొలకరి చినుకుకే విత్తనాలు నాటి నష్టపోవద్దు
రెండు మూడు వర్షాలు పడే వరకు ఆగండి
రైతు అవగాహన సదస్సులో ఏడీఆర్ మల్లారెడ్డి

వ్యవసాయ యూనివర్సిటీ, మే 15: రెండు మూడు వర్షాలు పడి నేల చల్లబడ్డాకే రైతులు సాగుకు ఉపక్రమించాలని పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఉప సంచాలకుడు (ఏడీఆర్) డాక్టర్ మల్లారెడ్డి సూచించారు. తొలకరి చినుకులకే విత్తనాలు నాటి నష్టపోవద్దని వివరించారు. రైతులు తమకు సమీపంలో ఉన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సలహా తీసుకొని సాగు పనులు మొదలుపెట్టాలని సూచించారు. 'సమతుల్య వ్యవసాయం' అనే అంశంపై వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో రైతులకు బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ ఏడాది వానకాలంలో మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సమతుల్య సాగు అవసరమని అన్నారు. నీటి సాంకేతికతకు అనుగుణంగా ఎరువులు, విత్తనాలు తీసుకోవాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను కొనేటప్పుడు అధికారులను సంప్రదించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అర్హత గల డీలర్‌తోగానీ, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులతోగానీ సంప్రదించి కొనుగోలు చేయాలని చెప్పారు. ఆ కొనుగోలు చేసిన వాటి రసీదులను పంట చివరి వరకు జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. అనంతరం నీటి సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం సంచాలకుడు డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. ఉద్యాన పంటలైన కూరగాయలు, పూలతోటల పెంపకంలోనై రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉద్యాన శాఖ అధికారులు ప్రేమ్ సింగ్, శేఖర్, రైతులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఆర్ డాక్టర్ మల్లారెడ్డి తదితరులు

రైతులకు అవగాహన

కొణిజర్ల, మే 15 : మొక్కజొన్న, పత్తి, మిరప పంట పూర్తైన తర్వాత పంట అవశేషాలను కాల్చవద్దని వైరా ఏడీఏ కరుణశ్రీ తెలిపారు. బుధవారం మండలంలోని మల్లుపల్లిలో రైతులకు అవగాహన కల్పించారు. పంట అవశేషాలు కాల్చడం వల్ల భూమిపై పొరల్లో ఉన్న ఉపయోగపడే సూక్ష్మజీవులు చనిపోతాయని, దీనివల్ల హాని చేసే సూక్ష్మజీవులు పెరుగుతాయన్నారు. రైతులు గమనించి వ్యర్థాలను భూమిలో కలియదున్నడంతో భూమిలో కార్బన్ శాతంతో పాటూ నత్రజని శాతం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏవో బాలాజీ, ఏఈవో కుమార్, రాజా, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న వైరా ఏడీఏ కరుణశ్రీ

మార్కెట్‌లోకి మహీంద్రా ఎక్స్ యూవీ 3 ఎక్స్‌వో

ఆవిష్కరించిన ట్రాఫిక్ ఏసీపీ బీ శ్రీనివాసులు

రఘునాథపాలెం, మే 15: మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా కొత్త వాహనాల తయారీ దిగ్గజ సంస్థ మహీంద్ర అండ్ మహీంద్ర మరో కొత్త మోడల్ వాహనాన్ని కస్టమర్ల ముందుకు తీసుకొచ్చింది. ఎక్స్ యూవీ 3 ఎక్స్‌వో పేరుతో ప్యాసింజర్ వెహికిల్‌ను మార్కెట్‌లోకి తీసుకొచ్చింది. ఈ నూతన ప్యాసింజర్ వాహనాన్ని బుధవారం ఖమ్మం నగరంలోని మహీంద్ర షోరూంలో ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ బీ శ్రీనివాసులు ఆవిష్కరించారు. వీవీసీ మోటర్స్ ఎండీ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మహీంద్రా ఎక్స్ యూవీ 3 ఎక్స్‌వో వాహనాన్ని ఆవిష్కరిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

సిస్టర్ మరియమ్మకు కరుణగిరిలో సత్కారం

ఖమ్మం రూరల్, మే 15: 50 ఏళ్లుగా వివిధ రాష్ట్రాల్లో విద్యావైద్య సేవలు అందిస్తూ క్రీస్తు బోధనలు చేసిన సిస్టర్ మరియమ్మను కరుణగిరి పుణ్యక్షేత్రంలో పలువురు బిషప్‌లు బుధవారం సన్మానించారు. మధిర మండలం బయ్యారం గ్రామానికి చెందిన మేడికొండ మరియమ్మ.. 50 ఏళ్ల క్రితం కతోలిక క్రైస్తవ సంఘంలో చేరింది. ఇన్నాళ్లుగా వివిధ రాష్ట్రాల్లో సేవలందిస్తూ వస్తోంది. ఈ క్రమంలో సంఘం బాధ్యులు ఖమ్మం కరుణగిరిలో బుధవారం ఆమెకు కృతజ్ఞత సభ నిర్వహించారు. కర్నూల్ బిషప్ గోరంట్ల జోసెఫ్, నల్గొండ మాజీ బిషప్ గోవింద్ జోజీ, ఖమ్మం బిషప్ సగిలి ప్రకాశ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంఘం పెద్దలు, బంధుమిత్రుల సమక్షంలో ఆమెను సత్కరించారు. ఇన్నాళ్ల ఆమె సేవలను అభినందించారు. కరుణగిరి డైరెక్టర్ మాథ్యూ వరప్రసాదరాజు తదితరులు పాల్గొన్నారు.

సిస్టర్ మరియమ్మను సత్కరిస్తున్న బిషప్ ప్రకాశ్, సంఘ పెద్దలు

లారీ యజమానుల ఆందోళన తాత్కాలిక వాయిదా

సత్తుపల్లి టౌన్, మే 15 : మూడు రోజుల నుంచి సత్తుపల్లి సింగరేణి బొగ్గు తోలకం లారీ యజమానులు చేస్తున్న ఆందోళన తాత్కాలికంగా వాయిదా పడింది. మంగళవారం కిష్టారం ఓసీ ఎదుట లారీ యజమానులు సింగరేణి కార్యకలాపాలను అడ్డుకోవడంతో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి చొరవచూపి లారీ యజమానులను, సింగరేణి అధికారులను పిలిపించి మాట్లాడారు. లారీ యజమానులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే సింగరేణి సంస్థ రవాణా విషయంలో దళారులను ఎందుకు ప్రోత్సహిస్తున్నారని కిష్టారం పీవో నర్సింహారావు, కొత్తగూడెం క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ మదన్‌మోహన్‌లను ప్రశ్నించారు. బొగ్గు తోలకం విషయంలో స్థానికంగా ఉన్న కొందరు దళారుల సమక్షంలో జరగడం వల్ల ఈ పరిస్థితి ఎదురవుతుందని లారీ యజమానుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే దళారులను ఎందుకు ప్రోత్సహిస్తున్నారంటూ సింగరేణి అధికారులపై మండిపడ్డారు. దళారులను పక్కన పెట్టి పర్మిట్లు పొందిన పరిశ్రమల యజమానులను, సత్తుపల్లి లారీ యజమానులను సమావేశపరిచి బొగ్గు క్వాలిటీ మారకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమస్యతో పాటు సత్తుపల్లి నుంచి రోడ్డు మార్గం ద్వారా కొత్తగూడెంలోని రుద్రంపూర్ కోల్ హ్యాండలింగ్ ప్లాంట్‌కు తరలివెళ్లే రవాణాను కొంతకాలం నిలిపివేయాలని ఎమ్మెల్యే చెప్పడంతో మూడురోజుల పాటు రవాణాని నిలిపివేస్తామని అధికారులు తెలిపారు. ఈ మూడురోజుల్లో బొగ్గు కొనుగోలు పర్మిట్లు పొందిన యజమానులను, లారీ యజమానులను ఒకే వేదికపై చేర్చి సమస్య తలెత్తకుండా పరిష్కరిస్తామని సింగరేణి పీవో నర్సింహారావు, క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ మదన్‌మోహన్, కిష్టారం క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ సురేష్‌లు తెలపడంతో లారీ యజమానుల ఆందోళన తాత్కాలికంగా విరమించుకున్నారు. దీంతో మంగళవారం నిలిచిపోయిన బొగ్గు రవాణా యథావిధిగా కొనసాగింది. ఎమ్మెల్యే రాగమయిని కలిసిన వారిలో లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు కొండపల్లి రమేష్‌రెడ్డి, కార్యదర్శి ఫిజర్, మాజీ అధ్యక్షుడు పీఎల్.ప్రసాద్, మౌలాలి, చిన్నంశెట్టి సూరిబాబు, రఫీ ఉన్నారు.

సత్తుపల్లిలోని సింగరేణి కార్యాలయం

రైతులు చెరువు మట్టిని సద్వినియోగం చేసుకోవాలి

వేంసూరు, మే 15 : ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లోని చెరువుల్లో ముమ్మరంగా పనులు జరుగుతున్నాయని, పోషకాలు కలిగిన మట్టిని రైతులు తమ పంట పొలాల్లోకి తోలుకొని భూసారాన్ని పెంచుకోవాలని ఏపీవో కోటేశ్వరరావు సూచించారు. గ్రామాల్లో పంట కాలువలు, చెరువులు ఉపాధిహామీ పనులు జరుగుతున్నాయని, మండలం మొత్తం మీద సుమారు 4500 మంది ఉపాధిహామీ పథకం ద్వారా కూలీలు పనిచేస్తున్నారని, కొలతల ఆధారం చేసిన పనికి వేతనాలు చెల్లించడం జరుగుతుందన్నారు.

ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలు

నిత్యావసర సరుకులు అందజేత

వైరాటౌన్, మే 15 : హంగర్ రిలీఫ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక దేవి జ్యూవెలరి షాపు వద్ద మిట్టపల్లి నాగేశ్వరరావు అందించిన నిత్యావసర సరుకులను అనాథ వృద్ధ మహిళలకు లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అందజేశారు. క్లబ్ బాధ్యులు చింతలపూడి వెంకటేశ్వరరావు, కొమిరిశెట్టి శ్రీధర్, చింతోజు నాగేశ్వరరావు, రాయపూడి నారాయణ, సురేశ్, రాంబాబు, వనమా వెంకటేశ్, మిట్టపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కేజీఎంసీలో స్వచ్ఛభారత్

ప్రభుత్వ మెడికల్ కాలేజీలో స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న యంత్రాంగం

ఖమ్మం సిటీ, మే 15: పరిసరాల పరిశుభ్రతపై ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల యంత్రాంగం దృష్టి సారించింది. వైద్య విద్యార్థుల్లో సామాజిక స్పృహను కల్పించడమే లక్ష్యంగా బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు సారథ్యంలో ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు, సిబ్బంది కలిసి కళాశాల ప్రాంగణంలోని చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. కళాశాలను అన్ని రంగాల్లో మెరుగ్గా ఉంచాలన్నదే తమ ఆశయమన్నారు. కళాశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూస్తున్నామన్నారు. అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ ఎల్ కిరణ్, డాక్టర్ కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, డాక్టర్ సృజన, సుగుణారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులు 'నియమావళి' పాటించాలి

నీలగిరి, మే 15 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని జిల్లా సాధారణ పరిశీలకుడు రాహుల్ బొజ్జ సూచించారు. పోటీలో ఉన్న అభ్యర్థులతో నల్లగొండ కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సులభంగా తీసుకోవద్దని అన్నారు. ఎన్నికల సంఘం జారీ చేసిన సూచనలు, నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి 9866377107 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, ఆర్డీవో రవి పాల్గొన్నారు.

మండలంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులు

పెనుబల్లి, మే 15: మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం వ్యవసాయ పనులు లేకపోవడంతో కూలీలతో పాటు, రైతులు అధికసంఖ్యలో పనుల్లో పాల్గొంటున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

నేడు మారోజు వీరన్న వర్ధంతి

ఖమ్మం సిటీ, మే 15: కుల నిర్మూళన సిద్ధాంత వైతాళికుడు మారోజు అని స్పర్శ అధ్యయన వేదిక వ్యవస్థాపకుడు కాకి భాస్కర్, బహుజన కమ్యునిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పొడకండి రాంబాబు అన్నారు. బుధవారం నగరంలోని ఖానాపురం హవేలీలోని పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక కార్యాలయంలో మారోజు వీరన్న వర్ధంతి సభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజిక తెలంగాణ పేరుతో 3 వేల సభలు నిర్వహించిన ఘనత మారోజు వీరన్నదేనని గుర్తుచేశారు.

వర్ధంతి సభల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

చరమాంకంలోనూ వీడని బంధం

చెట్టును కారు ఢీకొన్న ప్రమాదంలో వృద్ధ దంపతుల దుర్మరణం

ఎప్పుడో సుమారు 70 ఏళ్ల నాడు ఏడడుగులు వేశారు. ఇన్నాళ్లు కల్మషాలు లేని కలబోతల కాపురం చేశారు. చరమాంకంలో తోడూనీడగా ఉంటున్నారు. ఇంతలో మృత్యువు కాచుకొని ఉన్నట్లుగా తెలియలేదు. వారు కలిసి ప్రయాణిస్తున్న కారు.. ప్రమాదానికి గురైంది. ఇద్దరినీ ఒకేసారి తీసుకెళ్లింది. ఈ హృదయ విదారక ఘటన బోనకల్లులో బుధవారం జరిగింది.

-వివరాలు ప్రధాన సంచికలో..

చెట్టును కారు ఢీకొన్న ప్రమాదంలో మరణించిన వృద్ధ దంపతులు సూర్యనారాయణ, రుక్మిణి (ఫైల్)

20 కుటుంబాల కుల బహిష్కరణ

బొడ్రాయి నిర్మాణానికి చందా ఇవ్వలేదని కుల పెద్దల తీర్పు
బహిష్కృతుల ఇళ్లకు వెళ్లొద్దని ఆ సామాజిక వర్గానికి హుకుం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వద్దె రంగాపురంలో అమానుషం

అశ్వారావుపేట, మే 15 : బొడ్రాయి నిర్మాణానికి చందా ఇవ్వలేదనే కారణంతో ఓ సామాజిక వర్గానికి చెందిన పెద్దలు ఓ గ్రామంలోని కొన్ని కుటుంబాలను కుల బహిష్కరణ చేశారు. ఒకే సామాజికవర్గానికి చెందిన కుటుంబాలు నివసిస్తున్న ఆ గ్రామంలో ఈ బహిష్కృతులకు ఏ కుటుంబమూ సహకరించవద్దని హుకుం జారీ చేశారు. చివరికి కిరాణా దుకాణాల్లో కూడా వారికి సరుకులు విక్రయించవద్దని ఆదేశాలు ఇచ్చారు. తమ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరించి బహిష్కృతులతో ఎవరైనా మాట్లాడినా, సరుకులు విక్రయించినా, సహాయ సహకారాలు అందించినా రూ.5 వేల జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. దీంతో బాధిత కుటుంబాల వారు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితుల కథనం ప్రకారం.. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం వద్దె రంగాపురం గ్రామంలో ఒకే సామాజికవర్గానికి చెందిన కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే ఇటీవల గ్రామంలో బొడ్రాయి నిర్మించేందుకు కుల పెద్దలు చందాలు వసూలు చేస్తున్నారు. ఈ క్రమంలో సుమారు 10 రోజుల క్రితం పోలయ్య, తమ్మిశెట్టి పుష్పరాజు, వీర్రాజులతోపాటు మరికొందరిని కూడా కుల పెద్దలు చందాలు అడిగారు. అయితే తాము చర్చికి వెళ్తున్నామని, బొడ్రాయి నిర్మాణానికి తాము చందాలు ఇవ్వలేమని బాధితులు సమాధానం చెప్పారు. దీనిపై ఆగ్రహించిన కుల పెద్దలు.. చందా ఇవ్వని కుటుంబాలకు సహాయ నిరాకరణ చేయాలని, వారిని తమ కులం నుంచి బహిష్కరించాలని నిర్ణయించారు. ఈ మేరకు గ్రామంలోని అన్ని కుటుంబాలకూ ఆదేశాలు జారీ చేశారు. దీంతో బాధితులు బుధవారం స్థానిక పోలీసులను ఆశ్రయించారు.

రాజకీయ ప్రమేయం?

అయితే, ఈ వ్యవహారం వెనుక రాజకీయ ప్రమేయం, ప్రోద్బలం ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. రాజకీయాలతో సంబంధమున్న పొరుగు గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు.. తమ ప్రయోజనాల కోసం ఈ బహిష్కృత కుటుంబాలవారితోపాటు మరికొందరిని ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ విషయమై వివరణ కోరేందుకు ఎస్సై శివరామకృష్ణను ప్రయత్నించగా ఆయన అందుబాటులో లేరు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కొక్కెరగడ్డ ఉష**, W/o : శ్రీశాంత్, వయస్సు : 35 సం||లు, వృత్తి : ప్రయివేట్ ఉద్యోగం, నివాసం : ఇ.నెం. 4-83, మెయిన్‌రోడ్డు, కిష్టారం, సత్తుపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి బుణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు మరియు జిల్లా పరిషత్ ఖమ్మం, సత్తుపల్లి సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా, సత్తుపల్లి మండల పరిషత్, సత్తుపల్లి మున్సిపాలిటీ, అయ్యగారిపేట గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా ఏ వార్డులు, బ్లాకులతో సంబంధం లేకుండా ఇంటీరియర్‌గా వున్న ఖాళీ నివేశన స్థల సర్వే నెం. 137/అ/3 మింజుమలె య.0-04 కుంటలు, సర్వే నెం. 137/అ/2 మింజుమలె య.0-04 కుంటలు మరియు సర్వే నెం. 137/అ/4 మింజుమలె య.0-04 కుంటలు వెరశి ఒకే ప్రతిగా వున్న య.0-12 కుంటల దాఖలా 453.75 చ||గ||కు డాక్యుమెంట్ నెం. 4020/2019 గల ఆస్తికి హద్దులు : తూర్పు: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఆస్తి కొలత 97 అడుగులు, దక్షిణము : బొంతు సత్యనారాయణ గారి స్థలము, ఆస్తి కొలత 42 అడుగులు, పడమర : బొంతు వెంకటేశ్వరరావు గారి స్థలము, ఆస్తి కొలత 97 అడుగులు, ఉత్తరం : 30 అడుగుల వెడల్పు గల రోడ్డు, ఆస్తి కొలత 42 అడుగులు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కోటా నాగమణి**, W/o : జయరాజు, వయస్సు : 58 సం||లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం. 1-48, ఇల్లూరు, మధిర మండలం, ఖమ్మం జిల్లా గారికి బుణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు వారికి చెందిన మధిర సబ్ రిజిస్ట్రారు వారి అధికార ప్రాంతములో ఖమ్మం జిల్లా పరిషత్ మధిర మండల పరిషత్ ఇల్లూరు గ్రామ పంచాయితీలో ఏరియాలోని ఇల్లూరు గ్రామ మండుగల (యస్.యస్.మెంట్ నెం.101) ఇ.నెం. 2-24గా గల ఆర్.సి.సి. డాబా నిర్మాణ వైశాల్యం చ||అ|| 808.25లు, ఆర్.సి.సి. టాయిలెట్స్ నిర్మాణ వైశాల్యం చ||అ|| 48లు, ఇందులో గల కరెంటు మీటరు, నీటిపంపు ప్రహరి, యుక్తముగా గల మొత్తం స్థల విస్తీర్ణం చ||గ|| 352.63లు, డాక్యుమెంట్ నెం. 1098/2024 గల ఆస్తికి హద్దులు : తూర్పు: గ్రామ పంచాయితీ రోడ్డు, దక్షిణము : కోటా రామారావు గారి ఇల్లు, పడమర : కోటా వెంకట రత్నం & కోటా జమలయ్య గార్ల ఇండ్లు, ఉత్తరం : కోటా జాన్ గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

RECRUITMENT

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253

NT-3277

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

I, NARSAMSETTI KOTESHWARA RAO, (Old Name) S/o, NARSAMSETTI CHALAMAIAH, R/o. 6-2-46/C/4/1, JAMMIBANDA ROAD NO.5, NEAR SIDDAREDDY COLLEGE, KHAMMAM TOWN, KHAMMAM DIST. Hereby change my Name as NARSAMSETTY KOTESWAR RAO, (New Name) S/o. NARSAMSETTY CHALAMAIAH for all purpose.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616